గురువులు లేక గందరగోళం

ప్రభుత్వ పాఠశాలల్లో కుంటుపడుతున్న బోధన

- మహబూబ్‌నగర్ ఎస్పీ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ పోలీస్ లైన్ ఉన్నత పాఠశాలలో 627 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ తెలుగు, ఉర్దూ, ఆంగ్ల మాధ్యమాలు ఉన్నాయి. 30 మంది ఉపాధ్యాయులు అవసరం కాగా.. 21 మందే ఉన్నారు. మరో 9 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.
- న్యూటౌన్‌లోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో ఉర్దూ, ఆంగ్ల మాధ్యమాల్లో 330 మంది చదువుతున్నారు. 26 మంది ఉపాధ్యాయులకు 14 మందే పని చేస్తున్నారు. 2 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ప్రభుత్వ పోలీస్ లైన్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి వస్తున్న విద్యార్థులు

పాలమూరు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అనేక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి నెలా అనేక మంది ఉద్యోగ విరమణ పొందుతున్నారు. కానీ డీఎస్సీ ద్వారా సకాలంలో భర్తీ చేయకపోవడంతో ఖాళీ పోస్టులు అలాగే ఉంటున్నాయి. నాణ్యమైన విద్య అందక పోవడంతో అనుకున్న ఫలితాలను క్షేత్రస్థాయిలో రావడం లేదు. ● జిల్లాలో 457 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో 253 ఎస్జీటీ పోస్టులు ఆయా పాఠశాలల్లో ఖాళీగా ఉన్నాయి.

అనేక మంది డిప్యూటేషన్లలో.. : జిల్లాలోని 457 ఖాళీ పోస్టులతో పాటు అనేక మంది డిప్యుటేషన్ల పేరుతో పలు ప్రాంతాల్లో పని చేస్తున్నారు. డీఈవో కార్యాలయం, సమగ్ర శిక్షా, ఎన్‌సీఈఆర్‌టీ, ప్రభుత్వ బీఈడీ, ప్రభుత్వ డైట్ కళాశాలలో ఏళ్ల నుంచి తిష్ఠ వేశారు. ఇప్పుడు మళ్లీ ప్రభుత్వ బీఈడీ, ప్రభుత్వ డైట్ కళాశాలల్లో ఉపాధ్యాయులను తీసుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దీనివల్ల మరింత మంది ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల నుంచి వెళ్లిపోయే ప్రమాదం ఉంది.

స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు ఇలా..

పాఠ్యాంశం	ఖాళీలు
జీవశాస్త్రం	37
ఆంగ్లం	14
హిందీ	13
గణితం	11
పీడీ	8
భౌతికశాస్త్రం	11
సాంఘికశాస్త్రం	50
స్పెషల్ ఎడ్యుకేషన్	14
తెలుగు	31
ఉర్దూ	15

నెలాఖరుకు సర్దుబాటు : ఖాళీ పోస్టులను ఈ నెలాఖరుకు సర్దుబాటు చేయడానికి కృషి చేస్తాం. డిప్యుటేషన్, ఖాళీలతో కొన్ని సమస్యలు వస్తున్నాయి. బీఈడీ, డైట్ కళాశాలలకు ఉపాధ్యాయులు వెళ్తే సమస్య మరింత పెరిగే అవకాశం ఉంది. వివరాలను ప్రభుత్వానికి సమర్పిస్తాం.

- విజయకుమారి, డీఈవో

రాణా తనిఖీ

కోయిలకొండ, న్యూస్‌టుడే: కోయిలకొండ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఎస్పీ జానకి తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని, బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

శుభ్రతపై అవగాహన

భూత్పూర్, న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని, ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు సూచించారు. డ్రైడే - డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమిస్తాపూర్‌లో పర్యటించారు. వైద్యులు డా. శివకాంత్, డా. అబ్దుల్‌రబ్, హన్మంతు పాల్గొన్నారు.

నగరంలో వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలో వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని మేయర్ మమత పేర్కొన్నారు. శుక్రవారం 40వ డివిజన్ పరిధిలోని బోయపల్లిగేట్ చౌరస్తా, క్రిష్టియన్‌కాలనీ చౌరస్తాలో నగరపాలక సంస్థ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, కార్పొరేటర్ సి.బి.పూజితతో కలిసి ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ బెనహర్, సమీ, జాన్ శామ్యూల్, ప్రేమ్‌కుమార్, మోసిన్, విజయకుమార్, చంద్రమౌళి, శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. ఉ॥ 10 గం. నుంచి మ॥ 1 వరకు

మహబూబ్‌నగర్ : 8008333816 | భూత్పూర్ : 8686783574
బాలానగర్ : 9705983863 | దేవరకద్ర : 9000031648
జడ్చర్ల : 8008573899, 8008573901

దేవరకద్ర, న్యూస్‌టుడే: ?: దేవరకద్ర మండలం నాగారం - పెద్దరాజమూర్ మధ్య రహదారి మలుపులో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. **- నరేష్, నాగారం**

✔: సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. **- రాఘవేంద్ర, ఏఈ, దేవరకద్ర**

తెరపై ఈనాడు

శ్రీనివాస - **జన నాయకుడు.** బాలాజీ - **ది ఒడిస్సీ.** తిరుమల - **జన నాయకుడు.** వెంకటాద్రి - **ది చెన్నై లవ్ స్టోరీ.** వెంకటేశ్వర - **లెనిన్.** మైత్రి శ్రీకృష్ణ స్క్రీన్1 - **ది చెన్నై లవ్ స్టోరీ.** స్క్రీన్-2 - **జన నాయకుడు (రెండు ఆటలు) లెనిన్ (రెండు ఆటలు).**

దేవరకద్రలో.. రాఘవేంద్ర - **పెద్ది**

– న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ నగరం, దేవరకద్ర

'విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం'

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల జీవితాలతో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం చెలగాటమాడుతోందని టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ ఆరోపించారు. శుక్రవారం డీసీసీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. దిల్లీలో విద్యార్థులు శాంతియుతంగా చేస్తున్న ఆందోళనపై దాడులకు తెగబడటం ప్రజాస్వామ్యం తలదించుకునేదిగా ఉందన్నారు. నాటి భారాస పాలనలోనూ ఇంటర్ ప్రశ్నపత్రాలు లీకవ్వడంతో 27 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని, కారణమైన ఓ సంస్థ భారాస ముఖ్య నేతలదేనని ఆరోపించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ సి.జె.బెనహర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్

పల్లెల్లో వనమహోత్సవం

భూత్పూర్, న్యూస్‌టుడే: వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం మొక్కల పంపిణీ చేపట్టారు. ఏవీఆర్‌కాలనీ, భట్టుపల్లిలో అందించారు. ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ.. మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. సర్పంచి తావుర్యానాయక్, పంచాయతీ కార్యదర్శి రజిత పాల్గొన్నారు.

భూగర్భ జలాలు సంరక్షిద్దాం

భూత్పూర్, న్యూస్‌టుడే: భూగర్భ జలాలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పుర కమిషనర్ పవన్‌కుమార్ అన్నారు. పట్టణ పరిధిలోని గోప్లాపూర్‌లో శుక్రవారం పర్యటించారు. ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు లాలునాయక్, పద్మ, వార్డు అధికారి శివకుమార్ పాల్గొన్నారు.

పిల్లలను బడిలో చేర్పించండి

భూత్పూర్, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈవో ఉషారాణి సూచించారు. భూత్పూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు రెండో రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఏఎంవో సందర్శించి అవగాహన కల్పించారు. నూతన బోధన పద్ధతులతో అభ్యసన సామర్థ్యాలు మెరుగుపర్చాలని సూచించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే: బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామంలో నలుగురు ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందారు. శుక్రవారం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, భారాస మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి పాల్గొన్నారు.

'అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్'

జడ్చర్ల న్యూటౌన్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ నాయకులు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని భాజపా నాయకులు ఆరోపించారు. మోదీ పాలన ఓర్వలేని నాయకులు బురద జల్లుతున్నారని విమర్శించారు. శుక్రవారం మిడ్జిల్‌లో పార్టీ మండల అధ్యక్షుడు నరేష్‌నాయక్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

సమస్యల పరిష్కారానికి వినతి

జడ్చర్ల పట్టణం, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఆర్ఎస్ఎంఏ (టస్మా) జడ్చర్ల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆర్‌టీఐ పేరుతో కొందరు ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అయ్యూబ్, నరేష్, విష్ణు, గోవర్ధన్, గోపినాథ్, సందీప్, బాలరాజు, రవీందర్‌రెడ్డి, భరత్ పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

25 నుంచి నిరసన కార్యక్రమాలు

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్) న్యూస్‌టుడే: భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి ఆగస్టు 15వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు భాజపా జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శ్రీనాథ్, రాష్ట్ర కార్యదర్శి అరవిందకుమార్‌రెడ్డి, రమేశ్‌కుమార్, రాజేశ్ పాల్గొన్నారు.

ఉపాధి భద్రత కల్పించాలని డిమాండ్

భూత్పూర్, న్యూస్‌టుడే: రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న హమాలీ, సిబ్బందికి ఉపాధితో కూడిన భద్రత కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. భూత్పూర్‌లో శుక్రవారం నిర్వహించిన సంఘం సమావేశంలో మాట్లాడారు. కొండన్న, షాకీర్, ఖలీమ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఓటు ఉండేలా కృషి

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

ఎన్యూమరేషన్ పత్రాన్ని బీఎల్‌వోకు అందజేస్తున్న శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు, న్యూస్‌టుడే: అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలని, అందుకోసం బూత్ స్థాయి అధికారులు కృషి చేయాలని భారాస మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ మేరకు స్థానిక శ్రీనివాసకాలనీలో తన నివాసంలో ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ పత్రాలను శ్రీనివాస్ గౌడ్ బీఎల్‌వోకు సమర్పించారు. గ్రామాల్లో 18 ఏళ్లు నిండిన యువత, పెళ్లిలతో చిరునామా మారిన మహిళలు, ఇప్పటివరకు ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులందరినీ గుర్తించి నమోదు చేయాలని కోరారు.

సమగ్ర న్యాయ విచారణ జరపండి

కోయిలకొండ: ధర్నా చేస్తున్న విద్యార్థులు

పాలమూరు, దేవరకద్ర, బాలానగర్, మిడ్జిల్, నవాబ్‌పేట, కోయిలకొండ, న్యూస్‌టుడే: నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ, విద్యార్థులపై దాడిని నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు శుక్రవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. నీట్ పరీక్షలపై సమగ్ర న్యాయ విచారణ జరపాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కోయిలకొండలో పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు నర్సింహ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించి మాట్లాడారు. ● ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నవాబ్‌పేట, బాలానగర్‌లో బంద్ చేపట్టారు. ● పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యాక్షుడు హర్షవర్ధన్ ఆధ్వర్యంలో దేవరకద్రలో ర్యాలీ చేపట్టారు.

మహబూబ్‌నగర్: నిరసన తెలుపుతున్న నాయకులు

దేవరకద్రలో విద్యార్థుల ర్యాలీ

తొలి ఏకాదశి ఆరాధన ఉత్సవాలు

నవాబ్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని కొల్లూరు గ్రామ చింతలపురి చిన్మయ్యస్వామి మఠంలో శుక్రవారం ఆషాఢ తొలి ఏకాదశి ఆరాధన మహోత్సవాలు నిర్వహించారు. పీఠాధిపతి నందీశ్వర స్వామి ఇంటి నుంచి స్వామి వారిని దేవాలయం వరకు ఊరేగింపు తీసుకొచ్చారు. భక్తులు స్నానమాచరించి, తడి వస్త్రాలతో దేవాలయం చుట్టు ప్రదక్షిణలు చేశారు. స్వామివారి వెండి పాదుకలకు పూజలు చేశారు. 108 బిందెలతో జలాభిషేకం చేపట్టారు.

స్వామివారి ఊరేగింపు భక్తులు

ఎస్సీ అభ్యర్థులకు రిజర్వేషన్ల అమలుకు విన్నపం

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్) న్యూస్‌టుడే: రానున్న ఎన్నికల్లో ఎస్సీ అభ్యర్థులకు 15 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భాజపా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మిట్టమీది నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. రాష్ట్ర, జిల్లా నాయకులు ఎడ్ల కృష్ణయ్య, కొండయ్య, ఎం.రాము, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న భాజపా ఎస్సీ మోర్చా నాయకులు

కేటీఆర్ జన్మదిన వేడుకలు

పాలమూరు, భూత్పూర్, నవాబ్‌పేట, మిడ్జిల్, కోయిలకొండ, న్యూస్‌టుడే: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. నాయకులు కేకు కోశారు. భూత్పూర్‌లో కౌన్సిలర్ గడ్డం ప్రేమ్‌కుమార్, సర్పంచి సురేష్, మాజీ సర్పంచి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ● మిడ్జిల్‌లో సుదర్శన్, పాండుయాదవ్, శ్రీనివాస్‌గౌడ్, జంగారెడ్డి, శేఖర్‌రెడ్డి జన్మదినం నిర్వహించారు. ● నవాబ్‌పేట పీఏసీఎస్ ఆవరణలో పార్టీ మండలాధ్యక్షుడు నర్సింహులు మొక్కలు నాటారు. ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. ● కోయిలకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో భారాస మండలాధ్యక్షుడు కృష్ణయ్య పండ్లు పంచారు. ● జిల్లా కేంద్రంలో అంధుల పాఠశాలలో పండ్లను పంపిణీ చేశారు.

భూత్పూర్‌లో వేడుకలు నిర్వహిస్తున్న భారాస శ్రేణులు.. చిన్నారులకు పండ్లు పంపిణీ చేస్తున్న భారాస నాయకులు

పెద్దమ్మతల్లి బోనాలు

భూత్పూర్, బాలానగర్, న్యూస్‌టుడే: మద్దిగట్లలో పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవాలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనం సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచి సురేష్, ఆలయ కమిటీ సభ్యులు మన్యంరెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బాలానగర్ మండలం గుండేడ్‌లో పోచమ్మ బోనాలు నిర్వహించారు.

పింఛను సవరణ చేపట్టాలని ధర్నా

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే: బీఎస్ఎన్ఎల్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతన సవరణ, విశ్రాంత ఉద్యోగులకు పింఛను సవరణ చేపట్టాలని ఏఐబీడీపీఏ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగయ్య, సి.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, పాండురంగం, రోషన్‌బాషా, శ్రీనివాసులు, మౌలీపీర, శోభాబాయి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న సిబ్బంది

26న ఏపీసీఆర్ జిల్లా కమిటీ నియామకం

మహబూబ్‌నగర్ నగరం, న్యూస్‌టుడే: అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ (ఏపీసీఆర్) మహబూబ్‌నగర్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఈ నెల 26న ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలోని మహబూబియా హాల్లో నియమిస్తున్నట్లు మిల్లీ మహజ్ జిల్లా నాయకుడు తఖీ హుస్సేన్ వెల్లడించారు. శుక్రవారం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాయకులు తయ్యబ్, అబ్దుల్లా, మొయిజ్, బషీర్ పాల్గొన్నారు.

వానలు కురవాలని ప్రత్యేక పూజలు

కోయిలకొండ, న్యూస్‌టుడే: వానలు సమృద్ధిగా కురవాలని కోయిలకొండ మండలం సూరారం గ్రామంలో సప్తదిన భజన కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు కురిసి పంటలు పండాలని వేడుకున్నారు.

ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకం

జడ్చర్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాథమిక విద్య బలోపేతంలో ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంఈవో శంకర్ అన్నారు. శుక్రవారం బాలానగర్ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుల శిక్షణ తరగతులను పరిశీలించి మాట్లాడారు. సమవేశంలో శ్వేత, శ్రీవాణి, రజిత, నాగరాజు, రాజశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎంజీజీహెచ్‌లో రోగి పరారీ

కృష్ణయ్య

మహబూబ్‌నగర్ నేరవిభాగం, న్యూస్‌టుడే: చికిత్స కోసం మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి వచ్చిన రోగి పరారయ్యాడు. సీసీ ఫుటేజ్ చూడాలని రోగి కుమారుడు కోరినా సిబ్బంది పట్టించుకోకపోవడంతో బాధితులు రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. వారి కథనం మేరకు..నవాబ్‌పేట మండలం చౌడాపూర్‌కు చెందిన సి.కృష్ణయ్య అలియాస్ యాదయ్య (50) భార్య చనిపోవడంతో ఇద్దరు కుమారులతో కలిసి గ్రామంలో పొలం పనులు చేస్తున్నారు. ఈ నెల 19న రాత్రి అతనికి ఫిట్స్ రావడంతో జీజీహెచ్‌లో చేర్పించారు. బాధితుడి వద్ద చిన్న కుమారుడు ఆనంద్ ఉంటున్నాడు. గురువారం కృష్ణయ్యకు ఫిట్స్ ఎక్కువగా రావడంతో వైద్యసేవల అనంతరం కొంత మేరకు ఆరోగ్యం కుదుటపడింది. శుక్రవారం ఉదయం 4 గంటలకు ఆనంద్ లేచి చూడగా, తండ్రి కనిపించలేదు. అల్లుడు యాదగిరి, కుమారుడు, ఇతర కుటుంబ సభ్యులు ఆసుపత్రి నిర్వాహకులకు సీసీ ఫుటేజ్ చూడాలని కోరగా నెట్ రావడం లేదని, మూడు గంటల తర్వాత రావాలని చెప్పడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. వారు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించగా, యాదయ్య ఆసుపత్రి నుంచి బయటకు వచ్చిన దృశ్యాలు కన్పించాయి.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు.. మహమ్మదాబాద్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. గండీడ్ మండలం చెన్నాయపల్లితండాకు చెందిన హరిశ్చందర్ శుక్రవారం ద్విచక్ర వాహనంపై కుల్కచర్ల నుంచి స్వగ్రామానికి వస్తున్నారు. నంచర్ల దగ్గర అదుపు తప్పి కిందపడ్డారు. 108 వాహనంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ -1 - హైదరాబాద్
3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ - 500001.

ఫారం నెం.13
అమ్మకపు ప్రకటన

(బ్యాంక్‌లు మరియు ఫైనాన్షియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం, 1993తో చదువబడే ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 38, 52(2) ప్రకారం అమ్మకం ప్రకటన)
R.P. No.175 / 2023 IN O.A. No.334 / 2022

వీరి మధ్య:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ట్రస్ట్స్‌డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ (SAM) బ్రాంచ్, సికింద్రాబాద్ డివిజన్, 5-9-76/2 మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎన్‌బిఐ అమరావతి ఎల్‌హెచ్‌ఓ ఎదురుగా, చాపెల్ రోడ్డు, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్, తెలంగాణ -500001. ... సర్టిఫికేట్ హోల్డర్ నెం.1
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, కార్పొరేట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్రెమిసెస్ నెం.6-3-879, పుల్లారెడ్డి బిల్డింగ్స్, గ్రీన్‌ల్యాండ్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ - 500016. ... సర్టిఫికేట్ హోల్డర్ నెం.2

వర్సెస్

మెస్సర్స్ విజయ్ టెక్స్‌టైల్ లిమిటెడ్ & ఇతరులు ... సర్టిఫికేట్ డెటార్

1. ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌లు మరియు ఫైనాన్షియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం 1993 యొక్క 19(22) విభాగం పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-1, హైదరాబాద్ వారిచే R.P. No.175/2023 in O.A. No.334/2022 ప్రకారం రికవరీ సర్టిఫికేట్ జారీచేయబడినది. ఇది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM బ్రాంచ్, సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, కార్పొరేట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్రెమిసెస్ నెం.6-3-879, పుల్లారెడ్డి బిల్డింగ్స్, గ్రీన్ ల్యాండ్, బేగంపేట, హైదరాబాద్, తెలంగాణ వర్సెస్ మెస్సర్స్ విజయ్ టెక్స్‌టైల్ లిమిటెడ్ & ఇతరుల మధ్య జరిగింది, మరియు సదరు రికవరీ సర్టిఫికేట్ అమలుపరచుట కొరకు దిగువ సంతకందారుకి పంపించబడినది.
2. రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన రూ.96,28,41,648/- (అక్షరాల తొంభై ఆరు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరాలు దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెటార్ నుండి అదాయపు పన్ను చట్టం, 1961 యొక్క రెండవ మరియు మూడవ షెడ్యూల్‌ల ప్రకారం వసూలు చేయుటకు R.P. No.175/2023 in O.A. No.334/2022 నందలి తీర్మానములు అమలుపరచుటకు దిగువ సంతకందారు చర్యలు చేపట్టినారు.
వీరికి,
1) మెస్సర్స్ విజయ్ టెక్స్‌టైల్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ విజయ్ కుమార్ గుప్తా, ఫ్యాక్టరీ చిరునామా: సర్వే నెం.139 నుండి 141 మరియు 143, రాజాపూర్ గ్రామం, బాలానగర్ మండలం, మహబూబ్ నగర్ జిల్లా, తెలంగాణ -509202. ... సర్టిఫికేట్ డెటార్స్ నెం.1
2) శ్రీ విజయ్ కుమార్ గుప్తా, తండ్రి : లేటు భగత్‌రామ్ గుప్తా, పురుషుడు, ప్లాట్ నెం.1232, రోడ్డు నెం.60, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500033. ... సర్టిఫికేట్ డెటార్స్ నెం.2
3) శ్రీ సుశీల్ కుమార్ గుప్తా, తండ్రి : విజయ్ కుమార్ గుప్తా, పురుషుడు, వయస్సు మేజర్, వృత్తి : వ్యాపారం, ప్లాట్ నెం.1232, రోడ్డు నెం.60, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500033. ... సర్టిఫికేట్ డెటార్స్ నెం.3
4) శ్రీమతి శశికళ గుప్తా, భర్త : విజయ్ కుమార్ గుప్తా, పురుషుడు, వయస్సు మేజర్, వృత్తి : వ్యాపారం, ప్లాట్ నెం.1232, రోడ్డు నెం.60, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ - 500033. ... సర్టిఫికేట్ డెటార్స్ నెం.4
3. రికవరీ సర్టిఫికేట్‌ను సంతృప్తి పరచే విధంగా దిగువ సంతకందారు ఇక్కడ జత చేయబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న చరాస్తులను విక్రయించమని ఆదేశించినారు.
4. తేది.10-09-2026 (విక్రయానికి నిర్ణయించిన తేది) నాటికి, సర్టిఫికేట్ హోల్డర్ సమర్పించిన లెక్కల పత్రం ప్రకారం ఖర్చులు మరియు వడ్డీతో సహా తేది.14.07.2026 నాటికి రూ.172,47,32,157.03 పై (అక్షరాల నూట డెబ్బై రెండు కోట్ల నలభై ఏడు లక్షల ముప్పై రెండు వేల నూట యాభై ఏడు రూపాయల మూడు పైసలు మాత్రమే) రికవరీ మొత్తం బాకీ ఉంది.
5. వాయిదా ఉత్తర్వులు లేనట్లయితే, సదరు ఆస్తిని దిగువ సంతకందారు సర్వీసు